www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 244 | ఆదివారం | 02- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## శ్రీవారి ఆలయంపై విమానం చక్కర్లు



2



# 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్

- దేశ అభివృద్ధి జర్నీలో మైలురాయి
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్
- బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు
- బడ్జెట్‌లో ఏపీకి భారీ కేటాయింపులు

తొలిఅడుగు, న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ. 34,20,409 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లలో రూ. 16,44,936 కోట్లుగా ఉండబోతున్నట్లు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి నిధులు కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించారు. శాస్త్ర, సాంకేతిక రంగానికి రూ. 55 వేల కోట్లు కేటాయించినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ 2025పై

## రాష్ట్ర బడ్జెట్ తయారీపై చర్చ

### మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం



తొలిఅడుగు, హైదరాబాద్ తెలంగాణ ముఖ్యమంత్రి కె. రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులతో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతి

2

## ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్

### బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నం : సీఎం చంద్రబాబు



తొలిఅడుగు, : అమరావతి : 2025-26: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను ఆమె ప్రవేశపెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింబించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. మహిళా,

2

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఎనిమిది మంది మావోయిస్టులు హతం



తొలిఅడుగు, బీజాపూర్ : ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా గంగులూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. మావోయిస్టుల గురించి పక్కా సమాచారం అందుకున్న భద్రతా బలగాలు

2

## మధ్య తరగతి ప్రజలు ఎప్పుడూ ప్రధాని గుండెల్లోనే ఉంటారు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : 2025-26కు సంబంధించిన బడ్జెట్‌ను కేంద్రం ఇవాళ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభ ముందు ఉంచారు. ఈ సందర్భంగా వేతన జీవులకు భారీ ఊరట కల్పించారు. రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కల్పించినట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో బడ్జెట్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు.

2

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది



### కేంద్ర బడ్జెట్‌పై రాహుల్‌గాంధీ విమర్శ

తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఇవాళ పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పందించారు. ఈ బడ్జెట్ 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా రాహుల్‌గాంధీ నేరుగా

2

## నేడు కాంగ్రెస్ ధర్నా



- బడ్జెట్లో వివక్షకు వ్యతిరేకంగా నిరసన
- ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

తొలిఅడుగు, హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్షకు నిరసనగా ఆదివారం ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ భారీ ధర్నాను నిర్వహించనుంది. ఈ మేరకు శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రకటించారు. బడ్జెట్లో తెలంగాణ పట్ల చూపిన వివక్షను నిరసిస్తూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా స్థానిక అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అనుబంధ సంఘాల నేతలు తదితరులు పాల్గొనాలని పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

- ఇద్దరు కేంద్ర మంత్రులున్నా స్వరాష్ట్రానికి నిధులు సున్నా
- బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు నివేదికలే తెలంగాణకు శాపం
- బడ్జెట్ ను సవరించి తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించండి
- కేంద్రాన్ని డిమాండ్ చేసిన మంత్రి సీతక్క



తొలిఅడుగు, (హైదరాబాద్) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని మంత్రి సీతక్క ఆక్షేపించారు. నూతన రాష్ట్రమైన తెలంగాణపై కేంద్రం పక్షపాత వైఖరితో కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని గౌరవిస్తూ ఏపీకి బడ్జెట్ లో నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం...తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం మర్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 62 పేజీల బడ్జెట్ ప్రసంగ పాఠంలో, 77 నిమిషాల ప్రసంగంలో తెలంగాణ పదం లేకపోవడం తెలంగాణ పట్ల బీజేపీ సర్కార్ ప్రదర్శిస్తున్న వివక్షతకు అద్దం పడుతుందన్నారు. ప్రత్యేకంగా తెలంగాణకు

2

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

గంగులూర్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో పోలీసులు, నక్సల్స్‌కు మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ప్రస్తుతం ఇంకా మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉన్నది. ఇటీవల కాలంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగులుతున్నది. పార్టీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఏఓబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చలపతితో పాటు 16 మంది వరకు మావోలు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో ఎనిమిది ప్రాణాలు కోల్పోయారు.

## మధ్య తరగతి ప్రజలు ఎప్పుడూ ప్రధాని గుండెల్లోనే ఉంటారు

మధ్యతరగతి ప్రజలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హృదయంలో ఎల్లప్పుడూ స్థానం ఉంటుందన్నారు. సంవత్సరానికి రూ.12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తులకు ఎలాంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేకుండా కేంద్ర బడ్జెట్‌లో వెసులుబాటు కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రయోజనం పొందిన లబ్ధిదారులందరికీ అమిత్ షా అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. కేంద్రం రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కల్పించిన విషయం తెలిసిందే. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ మేరకు ప్రకటన చేశారు. రూ.12 లక్షలకు మించిన ఆదాయం ఉన్నవారికి శ్లాబులవారీగా పన్నులను నిర్ణయించారు. రూ.20లక్షల నుంచి రూ.24 లక్షల వరకు 25 శాతం పన్నుగా నిర్ణయించారు. రూ.16 లక్షల నుంచి 20 లక్షల్లోపు ఆదాయంపై 20 శాతం పన్నుగా నిర్ణయించారు. ఈ నిర్ణయం ద్వారా రూ.18 లక్షల వరకు ఆదాయం వచ్చే వారికి రూ.70 వేల వరకు లబ్ధి చేకూరనుంది. అలాగే రూ.25 లక్షల వరకు ఆదాయం వచ్చే వారికి రూ.1.10 లక్షల వరకు లబ్ధి చేకూరనుంది.

## ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్

మొదటిపేజీ తరువాయి

పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బడ్జెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బడ్జెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బడ్జెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం

## రాష్ట్ర బడ్జెట్ తయారీపై చర్చ



మొదటిపేజీ తరువాయి

పాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2025–26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో బడ్జెట్ 2025–26 రూపకల్పనపై ప్రాధాన్యత ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించనుంది. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వం అవసరమైన రుణాల కోసం సూచనలపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నమని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ పెంచడంపై మాట్లాడుతూ, ఈ బడ్జెట్ ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఈ బడ్జెట్‌లో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు బడ్జెట్ ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ఠ ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుందని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా



అవకాశాలుంటాయని తెలిపారు.

– బడ్జెట్‌లో ఏపీకి భారీ కేటాయింపులు

2025 కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి భారీ కేటాయింపులు దక్కాయి. అత్యధికంగా పోలవరం ప్రాజెక్టు కోసం రూ.5936 కోట్లను కేటాయించింది. గత ఏడాది వైసీపీ ప్రభుత్వ హయాంలో కేటాయించిన దానితో పోలిస్తే ఇది 400 కోట్లు అధికం. ఇది కాకుండా పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లను కేటాయించింది. వీటితో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్టు ఇలా ఏపీకి పలు కేటాయింపులు

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది

మొదటిపేజీ తరువాయి

'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది' అని వ్యాఖ్యానించారు. అయితే మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ మాత్రం బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ బడ్జెట్‌ను దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఒక వీడియో ప్రసంగాన్ని విడుదల చేశారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

మొదటిపేజీ తరువాయి

ఏ ఒక్క ప్రాజెక్టును, ప్రత్యేక ప్రయోజనాలను మంజూరు చేయక తెలంగాణను బీజేపీ అన్యాయం చేసిందని..దీన్ని ఊరురా ఎండగడతామని హెచ్చరించారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను, ఇద్దరు కేంద్ర మంత్రులను గెలిపిస్తే...తెలంగాణకు కేంద్రం గుండు సున్నా ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి ఒక రూపాయి వెళితే.. 42 పైసలే తెలంగాణకు తిరిగి వస్తున్నాయని..అలాంటప్పుడు తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఎందుకు కేటాయించరని కేంద్రాన్ని సీతక్క ప్రశ్నించారు.

తెలంగాణకు అన్యాయం చేస్తున్న కేంద్రాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష బీఆర్ఎస్ ...తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడానికే పరిమితం అవుతుందని సీతక్క పేర్కొన్నారు. అయితే గతంలో తప్పుడు నివేదికలతో కేంద్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం తప్పుదోవ పట్టించడం వల్లే నిధులు రాకపోవడానికి కారణమని సీతక్క తెలిపారు. గొప్పలకు పోయి, ధనిక రాష్ట్రమని భ్రమలు కల్పించడం వల్లే రావాల్సిన నిధులు తెలంగాణకు రావడం లేదన్నారు. బీజేపీ పాపంలో బీఆర్ఎస్ పాత్ర ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1059 గ్రామాలు, ఆవాసాల్లో మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు కాకున్నా..మిషన్ భగీరథ వంద శాతం పూర్తయినట్లు తప్పుడు నివేదికలు కేంద్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సమర్పించడం వల్లా..గ్రామీణ తాగు నీటి ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు తెచ్చుకునే అవకాశాన్ని రాష్ట్రం కోల్పోయిందన్నారు. తెలంగాణలో వెనకబడిన ప్రాంతాలు లేవని కేంద్రానికి బీఆర్ఎస్ గతంలో నివేదించిందని...దీంతో ఏపీ వెనకబడిన ప్రాంతాలకు అభివృద్ధి నిధులు మంజూరు చేసిన కేంద్రం..తెలంగాణకు మాత్రం నయా పైసా విదిల్చ లేదని ఆవేదన వ్యక్తం చేసారు. బీఆర్ఎస్ వాస్తవాలు దాచిన ఫలితమే తెలంగాణకు శాపంగా మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలను పక్కకు పెట్టడానికి బీఆర్ఎస్ తీరే కారణమన్నారు సీతక్క. అయితే తెలంగాణకే కాదు..యావత్ దేశ ప్రజలను కేంద్ర బడ్జెట్ నిరాశపరిచిందన్నారు మంత్రి సీతక్క. పంట పెట్టుబడి సహాయం కోసం కిసాన్ సమ్మాన్ యోజన మొత్తాన్ని పెంచుతామని క్యాబినెట్లో నిర్ణయించినా..బడ్జెట్ లో మాత్రం పెంపు ప్రతిపాదన లేదని గుర్తు చేసారు. 60 ఏళ్ల దాటిన రైతులకు నెలవారి పింఛన్లు అందిస్తామని 6 ఏండ్ల కింద హామీ ఇచ్చిన కేంద్రం..ఈ ఏడాది బడ్జెట్ లో కూడా పింఛన్ల



ప్రస్తావన చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య, ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పన విషయంలో నిర్దిష్టంగా నిధులు కేటాయించకుండా..వట్టి మాటలతోనే బడ్జెట్ ను సరిపుచ్చారని వెల్లడించారు. నిర్దిష్టంగా ఈ ఏడాదికి సంబంధించిన కేటాయింపులను స్పష్టం చేయకుండా..పంచ వర్ష ప్రణాళికల మాదిరిగా..వచ్చే ఏదేళ్ల కోసమంటూ భారీ గణాంకాలతో గారడీ లెక్కలతో ప్రజలను మభ్య పెట్టేలా కేంద్రం బడ్జెట్ రూపొందించిదని ఆక్షేపించారు సీతక్క. కనీసం బడ్జెట్ చర్చ సందర్భంగా..సభ్యుల అభిప్రాయాలకు అనుగుణంగా బడ్జెట్ లో తెలంగాణ కు, సగటు జీవికి ప్రాధాన్యత కల్పించాలని మంత్రి సీతక్క డిమాండ్ చేసారు.

## శ్రీవారి ఆలయంపై విమానం చక్కర్లు

తొలిఅడుగు, తిరుమల శ్రీవారి ఆలయం పైనుంచి మరోసారి ఓ విమానం చక్కర్లు కొట్టింది. శనివారం నాడు ఆలయ గోపురంపై నుంచి విమానం వెళ్లింది. దీనిపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీవారి ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం నిషేధం. ఆలయం పై నుంచి రాకపోకలు సాగిస్తే ఉపద్రవాలు సంభవిస్తాయని ఆగమ పండితులు టీడీపీకి సూచించారు. ఈ నేపథ్యంలోనే శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి టీటీడీ అనేకసార్లు ఫిర్యాదు చేసింది. తిరుమల శ్రీవారి ఆలయ ప్రాంతాన్ని నోఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని కోరింది. అయినప్పటికీ టీటీడీ విజ్ఞప్తిపై కేంద్ర విమానయాన శాఖ పట్టించుకోకుండా అలసత్వం వహిస్తోంది. పౌర విమాన శాఖ మంత్రిగా టీడీపీ ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు ఉన్నప్పటికీ దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు భక్తులు మండిపడుతున్నారు.



## జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక



తొలిఅడుగు, ధర్మారం, ఫిబ్రవరి 01 : ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్ష లో జిల్లా స్థాయి కి ఎంపిక విషయం ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ,తృతీయ స్థానాలు సాధించి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి గారు తెలిపారు. స్థానిక ధర్మారం మండల కేంద్రం లో ఈ నెల 31వ తేది శుక్రవారం రోజు (మండల వనరుల కేంద్రం) విద్యా శాఖ, ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్సు టీచర్స్ తెలంగాణ ఆధ్వర్యం లో నిర్వహించిన ధర్మారం మండల స్థాయి ఫిజిక్స్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ (భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్ష) లో ధర్మారం ఆదర్శ పాఠశాల పదవ తరగతి కి చెందిన ఎన్.స్వాతి మరియు పి. సిద్ధార్థ మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ,తృతీయ స్థానాలు సాధించి జిల్లా స్థాయి కి ఎంపిక కావటం జరిగింది. ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ గారు మాట్లాడుతూ సైన్సు అనేది మానవ జీవితానికి పునాది అని మానవ మనుగడకు భవిష్యత్తు కు ఆధారమైన భౌతిక శాస్త్రం లో విద్యార్థులు విజేతలుగా నిలవటం పై సంతోషం వ్యక్తం చేస్తూ, విజయానికి కృషి చేసిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించటం జరిగింది. సిద్ధార్థ మరియు స్వాతి జనవరి 4 వ తేది మంగళవారం రోజు పెద్దపల్లి జిల్లా స్థాయి భౌతికశాస్త్ర టాలెంట్ టెస్ట్ కి ధర్మారం మండలం తరుపున పాల్గొంటున్నారని, జిల్లా స్థాయి ఎంపిక పట్ల ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి గారు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నరేంద్రబాబు,శ్రీలత ఉపాధ్యాయ బృందం అభినందించటం జరిగింది.

## ఆలయ నిర్మాణానికి పదివేల రూపాయల విరాళం అందజేత



తొలిఅడుగు, దర్మారం, ఫిబ్రవరి 01 : పెద్దపెల్లి జిల్లా యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గారైన శ్రీ సందన వేణి రాజేందర్ యాదవ్ గారు,ధర్మారం మండలంలోని చామనపల్లి గ్రామ శ్రీశైల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ డెవలప్మెంట్ కొరకై పదివేల రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వేల్పుల నాగరాజు యాదవ్, వేల్పుల మల్లయ్య యాదవ్, కొమ్ము లచ్చయ్య యాదవ్, ఆవుల సంపత్ యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీ.ఆర్.ఎస్ నాయకుడు వరికుప్పల గణేష్ జన్మదిన వేడుకలు

తొలిఅడుగు, అమనగల్, ఫిబ్రవరి 01 : ఆమనగల్ మున్సిపాలిటీ బీ.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు వరికుప్పల గణేష్ జన్మదిన వేడుకలు మాజీ శాసనసభ్యులు శ్రీ గుర్క జయపాల్ యాదవ్ సమక్షంలో మున్సిపల్ బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు. శ్రీ పత్యనాయక్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనురాధ హత్య నాయక్, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ సీనియర్ నాయకులు ఉప్పల రాములు,గుత్తి బాలస్వామి,రూపం వెంకట్ రెడ్డి, మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురమల్ల సుభాష్, రమేష్ నాయక్ మున్సిపాలిటీ కార్యదర్శి శివకుమార్ ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్, నాయకులు సైదులు గౌడ్,మహేష్ నేత,చలిచిమల సతీష్,పూసల భాస్కర్,రాముల మహేష్,గోపి,దేవేందర్,మురళి,గణేష్ నాయక్,నిరంజన్,తిరుపతి,శివ,హుమ్లా నాయక్,పంతు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా మండల వాలీబాల్ టోర్నమెంట్

**– బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్**



తొలి అడుగు, చిన్నకోడూరు, ఫిబ్రవరి 01 : బి ఆర్ ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్రతొలిముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు జన్మదిన సందర్భంగా గౌరవ మాజీ మంత్రి హరీష్ రావు గారి సూచన మేరకుచిన్నకోడూరు మండల కేంద్రంలో చిన్నకోడూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడుతుంది. అని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు ఈ టోర్నమెంట్ ఆసక్తిగల మండల పరిధిలో ఉన్న యువత అంతా కూడా పాల్గొనగలరని అన్నారు. 3-02-2025 నుండి 07-02-2025 కొరకు చిన్నకోడూరు మండల కేంద్రంలో వాలీబాల్ ఎంట్రీ టీంలు లిస్ట్ తీసుకోబడుతుంది. ఇట్టి యొక్క టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి. మొదటి బహుమతి 1,00000 రూపాయలు రెండవ బహుమతి 75,000 రూపాయలు మూడో బహుమతి 50,000రూపాయలు గా నిర్ణయించబడిందని అన్నారు. పూర్తి వివరాలు, టీంలు ఎంట్రీ చేసుకోవడానికి ఈ క్రింది వారిని సంప్రదించవలసిందిగా కోరుతున్నాను. కాముని ఉమేష్ చంద్ర- 9000333339, గుండెల్లి వేణు -9550926126, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి -944035108, గుజ్జ రాజు -8008809171, మన్నే ఆనంద్ - 9908819276 ముఖ్య గమనిక క్రీడాకారులకు పలు సూచనలు.... ఇట్టి యొక్క టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారుడి ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరి. ప్రతి ఒక్క టీంలో 7 మంది మాత్రమే క్రీడాకారులుగా ఉండాలి. ఇట్టి ఒక టోర్నమెంటుకు చిన్న కోడూరు మండల పరిధిలో ఉన్నటువంటి క్రీడాకారులు మాత్రమే అర్హులు. ఇట్టియొక్క టోర్నమెంట్లో మండలం లోని ఏ గ్రామం వారైతే ఆ గ్రామం వారు మాత్రమే ఒక టీం గా ఉండలి.

# ధర్మపురిలో పర్యటించిన విప్



తొలిఅడుగు, ధర్మపురి, ఫిబ్రవరి 01 : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం రోజున ధర్మపురిలోని మైనార్టీ కళాశాలను,మహాత్మా జ్యోతి బాపులె డిగ్రీ కళాశాలను జిల్లా వైద్యాధికారులు,సివిల్ సప్లై అధికారులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున ధర్మపురి మైనార్టీ కళాశాలలో ఉడకని అన్నం తినడం వల్ల అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యి హాస్టల్ కి వచ్చిన విద్యార్థులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం హాస్టల్లో ఉన్న తరగతి గదులను,వంట గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు.ఇంగ్లీష్ బోధన సిబ్బంది లేకపోవడం వల్ల కొంత ఇబ్బంది కలుగుతుందని విద్యార్థులు విప్ గారికి చెప్పిన వెంటనే సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ గారితో మాట్లాడి ఇంగ్లీష్ బోధన సిబ్బందిని వెంటనే నియమించాలని తెలిపారు.అదే విధంగా ఇంతకు ముందు విద్యార్థులు కొరకు పంపించిన బియ్యాన్ని సైతం మార్చి కొత్త బియ్యాన్ని పంపించాలని జిల్లా సివిల్ సప్లై డిఎమ్ గారిని ఆదేశించారు. తదుపరి మహాత్మా జ్యోతి బాపులె డిగ్రీ కళాశాలను సందర్శించి క్లాస్ రూం,వంటగదిని పరిశీలించి విద్యార్థులు,ఉపాధ్యాయులతో మాట్లాడారు.కలశాలలో సరిపడ సిబ్బంది లేక అదే విధంగా ఫ్యాన్స్ లేక విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని కలశాల యాజమాన్యం విప్ గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత శాఖ సెక్రటరీ గారితో మాట్లాడి సిబ్బందిని నియమించాలని తెలిపి,ఫ్యాన్లను సైతం స్వయంగా స్వంత ఖర్చులతో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెట్టే భోజన నాణ్యత విషయంలో ఉపాధ్యాయులు స్వయంగా బాధ్యత తీసుకోవాలని,ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందించాలని,విద్యార్థుల విద్యా విషయంలో,అందించే భోజనం విషయంలో ఎటువంటి ఇబ్బందులూ ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ప్రజ్ఞోత్సవ్ కార్యక్రమం




తొలిడుగు, జనగామ, ఫిబ్రవరి 01 : నర్మెట మండలం మండలంలోని ఆగ పేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఈరోజు మండల స్థాయి ఎఫ్ఎల్ ఎన్ ప్రజ్ఞోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎం. నగేష్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్మెట గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి మండల విద్యాధికారి మడిపల్లి ఐలయ్య గారు అధ్యక్షత వహించారు. ఈ సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని ఉద్భవించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, కథలు చెప్పడం, ప్రకృతిపై బొమ్మలు గీయడం , పాటలు పాడడం, గణితంలో క్విజ్, నాటకాలు, నృత్య పోటీలు వంటి తదితర ఈవెంట్లను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్ విద్యార్థిని ఇట్టబోయిన యశస్వినికి తెలుగు స్టోరీ రైటింగ్ ,రీడింగ్ రెండింటిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు వచ్చినందున మిగతా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నందుకు గ్రామస్తులు, తల్లిదండ్రులు, ప్రాథమిక పాఠశాల, హన్మంతాపూర్ ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వి.ఆశలత గైడ్ టీచర్స్ పీ. విద్యావతి, మినలాపురం పవన్ లు అభినందించారు.

# రాష్ట్ర ప్రభుత్వం బీసీల వాటా తేల్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- జాతీయ బీసీ రిజర్వేషన్ అట్రాసిటీ
- యాక్ట్ పోరాట సమితి
- జాతీయ కన్వీనర్ మంతెన మణికుమార్

తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 01 : బీసీలకు కేంద్ర బడ్జెట్లో లక్షకోట్లు కేటాయించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలి బీసీ బ్యాంకు ఏర్పాటు చేసి ఆర్థిక చేయూతనివ్వాలి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ని వెంటనే ఎత్తివేయాలి ఎంపీ, ఎమ్మెల్యే జడ్పిటిసి ఎంపీటీసీ ఎంపీపీ చైర్మన్ సర్పంచ్ కౌన్సిలర్లు లకు రిజర్వుడు స్థానాలు కల్పించాలి కేంద్రంలో రాష్ట్రంలో బీసీలకు మంత్రిత్వశాఖ కేటాయించాలి దేశవ్యాప్త కులగణ చేపట్టాలి, బీసీ అట్రాసిటీ యాక్ట్ ను అమలు చేయాలి. ప్రధానమంత్రి మోడీజీ కి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి. చేయాలని కేంద్ర బడ్జెట్లో బీసీలకు లక్షకోట్లు కేటాయించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలిఅని విజ్ఞప్తి చేశారు. నేటినుండి కేంద్ర ఆర్థిక బడ్జెట్ మొదటి సెషన్ సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా దేశంలో సగానికిపైగా ఉండి ఉత్పత్తిశ్రేణి వర్గాలుగా దేశ రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక గా ఉన్న బీసీలు అన్నిరంగాల్లో వెనుకబడి పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న ప్రభుత్వాలు ఇకనైనా కళ్ళు తెరవాలన్నారు. ఈబడ్జెట్ సమావేశాల్లోనే బీసీలకు లక్షకోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ బ్యాంకు ఏర్పాటు చేసి యువతకు ఉపాధికల్పనకై ఆర్థిక తోడ్పాటు అందించాలని సూచించారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలైనా కేంద్రంలో ఇటు రాష్ట్రంలో బీసీలకు ఓమంత్రిత్వ శాఖ లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఈలోటును తక్షణమే పూరించి బీసీల అభ్యున్నతికి పాటుపడాల్సిన బాధ్యత బీసీల ఓట్లతో మీరు సీఎం అయినారు ఎన్నికల హామీలు బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్ అమలు చేయాలి అదేవిధంగా బీసీలకు చట్టసభల్లో ఎంపీ, ఎమ్మెల్యే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎంపీపీ చైర్మన్ కౌన్సిలర్ల రిజర్వుడు సీట్లను కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకుపోవాలన్నారు దేశవ్యాప్త కులగణన ద్వారా బీసీల వాటా తేల్చాలన్నారు. బీసీ అట్రాసిటీ చట్టం అమలుచేసి బీసీ కులాల ఆత్మగౌరవాన్ని పెయించాలన్నారు.

జనాభా దామాషా ప్రకారం బీసీకు అన్ని హక్కులు కల్పించాలని అన్నారు. విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ, పదోన్నతుల్లో బీసీలు తీవ్ర అసమనతలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బీసీల ఓట్లతో మీరు సీఎం అయినా బీసీలకు సరైన న్యాయం చెయ్యలేక పోవడం దురదృష్టకరమని వాపోయారు. బీసీల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. ఏదేమైనా బీసీలు తమ హక్కుల సాధనలో ఐక్యతతో ముందుకు పోవాలని



పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలు ఒకరికొకరు సహకరించుకొని విజయం సాధించాలని హితవుపలికారు.

## జనగాం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 01 : అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి, కార్యదర్శి గుర్రాల సురేష్ గార్లు మాట్లాడుతూ రేపు జరగబోయే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు బీసీ లందరూ లక్షలాదిగా పార్టీలకతీతంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, బీసీల సమైక్యత చాటి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు 50% రిజర్వేషన్ అమలు చేయాలని , డిమాండ్ చేశారు కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు మారబోయిన శ్రీనివాస్ యాదవ్, కేమిడి సత్యనారాయణ,సందీప్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ:



తొలిఅడుగు, అమనగల్, ఫిబ్రవరి 01 అమనగల్ : అమనగల్ పట్టణ కేంద్రంలో అరబిందో ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం సపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని అరబిందో హైస్కూల్ కరస్పాండెంట్ సుధీర్ రెడ్డి అన్నారు. శనివారము ఆమనగల్లు పట్టణ కేంద్రంలో అరబిందో ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.ఒక రోజు కలెక్టర్లుగా హరిణి, కావేరి, అడిషనల్ కలెక్టర్లుగా సాయి కౌశిక్, సురేందర్, జాయింట్ కలెక్టర్లు గా శ్రీనిధి, లోకేష్, డీఈఓగా సాదియా, డిప్యూటీ డిఈఓగా నీతూ, పాఠశాల ప్రిన్సిపాల్ గా అఫియా, మనీచరణ్, వైస్ ప్రిన్సిపాల్ గా శ్రీవర్ష,ఆర్డీవో వైష్ణవి, ఎంఈఓ రస్మిత, ఎమ్మార్వో సమిత సింగ్ వ్యవహరించారు. సందర్భంగా ఒకరోజు గా వ్యవహరించిన విద్యార్థులు తమ వస్త్రధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రక్రియ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం భాస్కర్, నరేష్, నజీర్,సునీత, రాధా, హైమావతి,స్వప్న, సౌమ్య,సౌజన్య, భార్గవి శారదా, లక్షిప్రియాంక, లక్ష్మి ప్రియా, సంధ్య, యామిని, లావణ్య, శ్రీను, కృష్ణ, సింధు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో ఇందిరమ్మ ఇండ్ల వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలకు సహకరించాలి

- సిపిఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్

తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 01 : జనగా పట్టణంలోని ఇందిరమ్మ ఇండ్ల వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్పాస్ బ్రిడ్జి నిర్మించాలని 9వ రోజు సిపిఎం మండల కార్యదర్శి బోర నరేందర్ దండ వేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏసి రెడ్డి నగర్ ఇందిరమ్మ కాలనీ డబల్ బెడ్ రూమ్ కాలనీ మూడో విడత ఇందిరమ్మ కాలనీ ఎల్లముల పెంబర్తి సిద్దంకి పెదరాంచర్ల చౌదర్పల్లి శ్రీనివాస్పురం పోచన్నపేట గ్రామాల్లోనూ కలుపుతూ ఉన్న బీటీ రోడ్డు ఉన్నది ఎన్ హెచ్ 163 హైదరాబాద్ టు వరంగల్ బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది ఈ నిర్మాణంలో భాగంగా ఇప్పుడు ఉన్న రోడ్డుపై అండర్పాస్ బ్రిడ్జి నిర్మించడం వలన పైన తెలిపిన గ్రామాల కాలనీ ప్రజలకు నడిచి వెళ్లి చిన్నారులకు మహిళలకు వృద్ధులకు ఇబ్బంది పడతారని అన్నారు మహిళలకు రక్షణ లేకుండా ఉంటుంది కాబట్టి



తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి బైపాస్ బ్రిడ్జి ని నిర్మించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలోదీక్షలో కూర్చున్న వారు. గురుజాల లక్ష్మీ నరసింహారెడ్డి మారబోయిన మల్లయ్య సిద్ధిరాల ఉపేందర్ ఎండి మున్నీర్ భక్తుల అరుణ బండ మంజుల మేడ నాగమణి సంఘ భక్తుల కోటయ్య గుండె రేణుక తదితరులు కూర్చున్నారు.

## లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు

- ఈనెల 7న ఛలో హైదరాబాద్
- ఎం ఎస్ పి గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జంకి రాజు మాదిగ

తొలి అడుగు, చిన్నకోడూరు, ఫిబ్రవరి 01 : ఈనెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వేల గొంతుల్లో భాగంగా పద్మశ్రీ గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైదరాబాదులోని జరగనున్న .ఈ సందర్భంగా ఎంఎస్పి బెజ్జంకి. రాజు మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ.చేపట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సిద్దిపేట జిల్లా లోని కార్యవర్గంమాదిగ ఉపకులాల ప్రజాస్వామిక వాదులు మనిషికో డప్పు ఊరికో బస్సు సద్దిగట్టుకొని పెద్ద ఎత్తున తరలివచ్చి.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అన్నారు.



## మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో పంచామృత అభిషేకాలు

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 1 : జంగారెడ్డిగూడెం మండలం గురవాయి గూడెం గ్రామం నందు తెల్ల మద్ది చెట్టు కింద స్వయంభులే వెలసిన శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద ఈరోజు శనివారం సందర్భంగా, శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తికి అత్యకస్వాములు పంచామృత అభిషేకం నిర్వహించారు. మరియు శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రమైన పూర్వ భద్ర నక్షత్ర సందర్భంగా ఆలయ అష్టోత్తర మండపంపై ప్రత్యేక పూల తో అలంకరించిన వేదికపై శ్రీ స్వామివారిని, అమ్మవార్లను ఆసీనులను చేసి అర్చక స్వాములు శాస్త్రోక్తకంగా కళ్యాణ క్రతువులు నిర్వహించారు. సదరు కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి



అన్న ప్రసాదం స్వీకరించారు. శ్రీ స్వామివారి దర్శనం చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కొరగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిని ఆర్ వి చందన తెలిపారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

కార్పొరేట్ల అక్రమ చౌరబాటు

వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన పత్రం (ఎన్.పి.ఎఫ్.ఎ.ఎమ్) పేరిట కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఆరెస్సెస్, బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వ కుత్సిత ఉద్దేశాలను బహిర్గతం చేస్తున్నది. రైతుల ప్రయోజనాలను బలిపెట్టి కార్పొరేట్ లాభాలను అత్యధిక స్థాయికి చేర్చడం కోసం పన్నిన పన్నాగమిది.రైతాంగ ఉద్యమం ముందుకు తెచ్చిన ఏ ఒక్క కోర్కెనూ కేంద్రం తీవ్రంగా తీసుకోలేదని ఈ ముసాయిదా స్పష్టం చేస్తుంది. గరిష్ట మద్దతు ధర (ఎం.ఎస్.పి)ను చట్టబద్ధం చేయడం, వ్యవసాయంపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం, రైతాంగానికి అనుకూలమైన పరపతి సదుపాయాలు కలిగించడం వంటి కోర్కెలను అసలు పట్టించుకోలేదని తెలుస్తుంది. రాజ్యాంగం 246వ అధికరణం ప్రకారం వ్యవసాయ మార్కెటింగ్ రాష్ట్ర ప్రభుత్వ జాబితా లోనిదని కంటితుడుపుగా ఒప్పుకుంటూనే ఆ ముసాయిదా ప్రధాన శైలి మాత్రం సమాఖ్య విధానంపై రాష్ట్రాల అధికారాలపై దాడి చేసేదిగా వుంది. రాష్ట్రాల ప్రాయోజితమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను నిర్మూలించడం, ఎ.పి.ఎం.సి ల పాత్రను రద్దు చేయడం, చిన్న మధ్యతరహా రైతాంగాన్ని ప్రైవేటు వ్యాపార కూటములకు విపరీతంగా లోబడిపోక తప్పని పరిస్థితి కల్పించడానికి దారితీసేదిగా వుంది. ప్రైవేటు హోల్‌సేల్ మార్కెట్ల ఏర్పాటు, ముఖద్వారంలోనే కార్పొరేట్ వ్యాపారులు, ఎగుమతిదారులు కొనుక్కునే అవకాశం కల్పించడం వంటి అంశాలు ఈ ముసాయిదా ప్రధానంగా సూచిస్తున్నది. సంప్రదాయక వ్యవసాయ మార్కెట్ యార్డుల స్థానంలో కార్పొరేట్ అధీనంలోని గోదాములు, సిలోలు తీసుకురావడం, రాష్ట్ర వ్యాపిత మార్కెట్ ఫీజును వాణిజ్య ఫీజును ప్రవేశ పెట్టడం వంటివి ఈ ముసాయిదాలో ప్రధానంగా సూచించిన సంస్కరణల్లో వున్నాయి. బడా కార్పొరేట్లు ఎ.పి.ఎం.సి మార్కెట్ యార్డులను తోసిపుచ్చి తామే నేరుగా రైతుల ఉంచి కొనుగోలు చేయాలని ఆ ముసాయిదా ప్రతిపాదిస్తున్నది. రిలయన్స్, అదానీలతో సహా బడా కార్పొరేట్ కంపెనీలకు విస్తారమైన గోదాము వ్యవస్థ వుంది. హర్యానాలోని సిర్సా, పంజాబ్‌లోని లుధియానాలలో ప్రైవేటు రైల్వే నెట్‌వర్క్ కూడా వుంది. ఎం.ఎస్.పి అనే దానికి కార్పొరేట్ లాబీ, అలాగే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిదారులు పచ్చి వ్యతిరేకతతో వున్నారు. ఎందుకంటే వ్యవసాయోత్పత్తులను కారుచౌకగా కొనేయడమే ఎప్పుడూ వారి వ్యూహంగా వుంటున్నది. దానికి కొంత నాణ్యత జోడించి బ్రాండు వేసి మార్కెట్‌లో అమ్ముకోవడమే వారి లక్ష్యం. ఈ క్రమంలో విపరీతమైన లాభాలు గుట్టలు పోగు పోసుకోవాలని చూస్తారు. ఈ విధంగా బడా వ్యాపార వర్గాలు రైతులనూ అలాగే వినియోగదారులను కూడా దోచుకుంటున్నాయి. మార్కెట్ సామర్థ్యం పేరుతో కేంద్రం వ్యవసాయోత్పత్తులను కార్పొరేట్ లూటీకి అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేస్తున్నది. కార్పొరేట్ పరిశ్రమలు, వాణిజ్యవేత్తలు ప్రాథమిక ఉత్పత్తిదారులైన రైతుల నుంచి తాము కబళించిన అదనపు లాభంలో కొంత శాతాన్నయినా వారు అందించిన ముడి సరుకుకు గిట్టుబాటు ధరగా కలపాలని ముసాయిదాలో ఎలాంటి నియంత్రణ నిబంధన పెట్టలేదు. ఈ విధంగా బిజెపి నాయకత్వంలోని ఎన్.డి.ఎ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాలకు లొంగిపోతున్నది. రైతాంగ ఆత్మహత్యలు, రుణభారం కొనసాగడానికి కారణమవుతున్నది. రైతాంగం దివాళా తీసే పరిస్థితిని సృష్టిస్తున్నది. ఎ.పి.ఎం.సి చట్టాన్ని రద్దు చేయడంతో బీహార్‌లో మండీలు పోయాక ఎలాంటి శోచనీయ పరిస్థితులు ఏర్పడ్డాయో ఈ నివేదిక డాక్యుమెంటుగా నివేదించడం చెప్పుకోదగిన అంశం. ఇదెంతో వైరుధ్యభరితం. పరాకాష్ట. ఎందుకంటే ఢిల్లీలో రైతాంగ పోరాటం తారా స్థాయిలో వుండగా.. ఆరెస్సెస్-బిజెపి వర్గాలు, కేంద్ర ప్రభుత్వానికి సన్నిహితులైన కార్పొరేట్ వర్గాలు ఎ.పి.ఎం.సి చట్టం రద్దును వ్యవసాయ మార్కెట్ల నియంత్రణ ఎత్తివేతకు గొప్ప ఉదాహరణ అన్నట్టు కథనాలు ప్రచారంలో పెడుతూ వచ్చాయి. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయాలని ఈ ముసాయిదా సుస్పష్టంగా చెబుతోంది. వ్యవసాయాన్ని సంస్కరించడానికి అదొక్కటే మార్గమని చూపిస్తున్నది. ఉదాహరణకు ఈ ముసాయిదా ఎంతో గొప్పగా చెప్పబడిన మోడీ అత్యంత ప్రియ పథకమైన ఎఫ్.పి.వో పథకం కార్పొరేట్ చౌరబాటుకు మార్గంగా ఊహిస్తున్నది. దీని ప్రకారం ఎఫ్.పి.వోలు క్లస్టర్ల ప్రాతిపదికగా బడా వ్యాపార సంస్థలతో కాంట్రాక్టు ఏర్పాట్లు చేసుకుని రంగంలోకి దిగడానికి సానుకూల వాతావరణం సృష్టించాల్సి వుంటుంది. ఎఫ్.పి.వో పథకాన్ని ముందుకు తీసుకుపోవడానికి వీలుగా సి.ఐ.ఐ, ఎఫ్.ఐ.సి.సి.ఐ వంటి కార్పొరేట్ గ్రూపులు చూపిస్తున్న మహా ఆరాటం ఇప్పుడు ఆవిష్కృతమవుతున్నది. ఫ్యూచర్స్ బహిరంగ మార్కెట్ ద్వారా పెట్టుబడుల ప్రవేశాన్ని మరింత లోతుకు తీసుకుపోవాలన్న సూచనను కూడా ఇదే బడా వ్యాపార సంస్థల ఉచ్చుగా మాత్రమే చూడవలసి వుంటుంది. దీనివల్ల బహుళజాతి కంపెనీలు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు దేశీయ ఆహార పరిశ్రమలోకి ప్రవేశించి ఆధిక్యత సంపాదించి నియంత్రించేందుకు అవకాశం లభిస్తుంది. తద్వారా భారతీయుల ఆహార భద్రత ప్రమాదంలో పడుతుంది. ఈ ముసాయిదాకు ఇప్పటికే గట్టి ప్రతిఘటన మొదలైంది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుపై ఈ ముసాయిదాను దగ్ధం చేస్తూ దేశ వ్యాపితంగా వేలాది మంది రైతులను డిసెంబరు 23న ప్రదర్శనలో సమీకరించింది. అదే విధంగా జనవరి 26న ట్రాక్టర్లు/వాహనాల ర్యాలీలలోకి తీసుకొచ్చింది. హర్యానాలోని తొహానాలోనూ పంజాబ్‌లోని మోగాలోనూ జరిగిన రెండు మహా కిసాన్ పంచాయత్‌లలోనే 75 వేల మంది రైతులు సమీకృతులైనారు. ఇటీవలనే ఢిల్లీలో జరిగిన ఎస్.కె.ఎం జాతీయ సమావేశాలు ఈ పోరాటాన్ని మరింత తీవ్రం చేయాలని ప్రతినబూనాయి. భారత దేశ వ్యవసాయ రంగాన్ని దేశ విదేశీ కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి అప్పగించాలని చూస్తున్న బిజెపి, ఆరెస్సెస్ ప్రభుత్వ ప్రయత్నాలను అన్ని తరగతుల ప్రజలూ బలంగా ప్రతిఘటించడం అవసరం.

## ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల బూత్ ఇన్చార్జిల ముఖ్య సమావేశం



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 01 : త్వరలో జరగబోయే ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల స్థానం నుంచి శాసనమండలి సభ్యులు ఎన్నిక జరగనున్న నేపథ్యంలో చింతలపూడి శాసనసభ్యులు శృంగా రోషన్ కుమార్ అధ్యక్షతన జంగారెడ్డిగూడెంలో ఆలపాటి గంగాభవాని ఫంక్షన్ హాల్ నందు జరిగిన బూత్ ఇన్చార్జిల మరియు ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న పారాబత్తుల రాజశేఖర్ తో కలిసి హాజరైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టబదుల స్థానానికి ఓటర్లుగా నమోదయ్ ఉన్న ప్రతి వ్యక్తిని కలిసి పారాబత్తుల రాజశేఖర్ గారికి మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు గంటా మురళి రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి అనేది మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేసి చూపిస్తున్నారని, గత ప్రభుత్వంలో ఖజానా ఖాళీ అయిపోయిన ఛాయ శక్తులతో బడ్జెట్ను రూపొందించి అభివృద్ధి పదం వైపు మన రాష్ట్రాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో నిర్వహిస్తున్నటువంటి మొట్టమొదటి ఎన్నిక ఎమ్మెల్సీ ఎన్నికలను ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో చంద్రబాబు నాయుడు గారు బలపరిచినటువంటి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి మన శాసనసభకు పంపాలని ఆయన తెలియజేశారు. రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ శ్యాంసుందర్ శేషు మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వంలో ఎన్నో పథకాలతో ముందుకు దూసుకుపోతుందని, నిరుద్యోగ కల్పనకు 4 లక్షల ఉద్యోగాలు కల్పించారని, కొన్ని కోట్లతో రాష్ట్ర బడ్జెట్ను ఏర్పాటు చేసి అభివృద్ధి వైపు నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం రాబోయే అతికొద్ది రోజుల్లో మరిన్ని పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తారని, ఇప్పుడు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి బలపరిచిన పారాబత్తుల రాజశేఖర్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో గల రాష్ట్ర జిల్లా మరియు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## పేరా బత్తుల రాజశేఖర్ విజయమే మన లక్ష్యం

**– శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్**



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 1 : జంగారెడ్డిగూడెం పట్టణంలో ఆలపాటి గంగాభవాని కళ్యాణ వేదికలో జరిగిన ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ పరిచయ కార్యక్రమంలో సపాధ్యక్షులుగా పాల్గొన్న శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్

ఈ సమావేశంలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పారా బత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ మీరందరూ మీ మొదటి ప్రాధాన్యత ఓటును నా పేరు మీద ఉన్న బాక్సులో ఎన్నికల అధికారి చిన్న పిన్నుతో ఒకటవ సంఖ్యను రాయవలెనని కోరారు. ప్రధాన ఎన్నికల తర్వాత జరిగే అతిపెద్ద ఎన్నికల ఇవే కాబట్టి అందరూ కలిసి నన్ను గెలిపించాల్సిందే విజ్ఞప్తి చేశారు.

శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ, మన అందరం కలిసి పారాబత్తుల రాజశేఖర్ గారిని గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి బహుమతిగా ఇద్దామని అన్నారు.

అలాగే బూతు ఇన్చార్జీలు బాగా కష్టపడి నీ బూత్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క వాటర్కు అవగాహన కల్పించి ఓటు వేయాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు.

ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు గంజి వీరాంజనేయులు ఎమ్మెల్సీ ఉమ్మడి గోదావరి జిల్లాల ఇన్చార్జి మందలపు రవి, ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షణ అధికారి జి ఎన్ దొర, జనసేన చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య, మరియు నాలుగు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు బోత్ ఇన్చార్జులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో పెద్దపీట

**– టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు**



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 01 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఈ మధ్యలో ప్రవేశపెట్టిన అన్ని బడ్జెట్ లో ఉన్నతమైనదిగా ఉంది అని బడ్జెట్పై శనివారం అయనా ఒక పత్రికా ప్రకటన విధులు చేశారు. మధ్యతరగతి కుటుంబాలకు అన్ని రంగాల్లో అనుకూలంగా బడ్జెట్ ఉంది ఇది 100% ప్రజల బడ్జెట్ ప్రతి ఇంటికి కొళాయి ఇవ్వాలని ప్రధానమంత్రి ఆలోచనా అభినందనీయం. పోలవరం నిర్మాణానికి మూడు వేల కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. దేశంలోని 100 జిల్లాల్లో వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. ఏపీలో ఇరిగేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అన్ని శాఖలలో సంస్కరణలకు అధిక ప్రాధాన్యత 12 లక్షల రూపాయల సంపాదన ఉన్నవారికి టాక్స్ నుంచి మినహాయింపులు ఇవ్వడం శుభ పరిమాణం అని చెప్పారు.

## గురవాయిగూడెంలో ప్రమాదానికి గురైన వ్యక్తిని వేరే ఆసుపత్రికి తరలించిన శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 1 : జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామం నందు ప్రమాదానికి గురి అయిన వ్యక్తిని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించిన శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ జంగారెడ్డిగూడెంలో ఎమ్మెల్సీ సమావేశం ముగిసింది అనంతరం మండలంలోని నిమ్మగూడెం వెళుతున్న సమయంలో గురవాయిగూడెం లో బైక్ పై వెళుతున్న వ్యక్తిని ప్రమాదానికి గురైనట్లు చింతలపూడి ఎమ్మెల్యే గుర్తించి తక్షణమే తన వాహనాన్ని ఆపి, ఆటోలో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించిన శాసనసభ్యులు, ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ కి ఫోన్ చేసి అచ్చుతాపురం గ్రామానికి చెందిన కు విరిగిన వధి సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సన్నివేశాన్ని చూసిన చుట్టుపక్కల ప్రజలు శాసనసభ్యులను అభినందించారు.





## శ్రీ తుంబురీశ్వర (జాతర) మహోత్సవము వాల్ పోస్టర్ ఆవిష్కరణ

తొలి అడుగు, టేక్మాల్, ఫిబ్రవరి 01 : టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలోని క్రీస్తు శకం 11వ శతాబ్దానికి చెందిన కాకతీయుల కాలంనాటి చారిత్రాత్మక కట్టడమైన శ్రీ తుంబురీశ్వర ఆలయ (జాతర) ఉత్సవాలను ప్రతి సంవత్సరం మగ శుద్ధ మాసంలో ఐదు రోజులపాటు నిర్వహిస్తారని ఈ జాతర మహోత్సవాల కరపత్ర వాల్ పోస్టర్ ను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పెద్దల సమక్షంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం మగ శుద్ధ మాసంలో ఈనెల 09 నుండి మొదలుకొని 13 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గ్రామ పెద్దలు రాజ్ కుమార్, నర్సింలు, సంగయ్య,



కృష్ణమూర్తి, శ్రీరాములు, విటల్, రమేష్ గౌడ్, రాములు,నారాయణ, అంజయ్య, బాలయ్య, వసంత్ కుమార్, లక్ష్మణ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈ సింపుల్ టిప్స్‌తో ఒత్తిడికి చెక్ పెట్టొచ్చు..

తొలిఅడుగు, ఆరోగ్యం : ఒత్తిడి అనేది ఈ రోజుల్లో సర్వ సాధారణంగా మారింది. ఇంట్లోని ప్రాబ్లమ్స్, ఆఫీసులోని పని ఒత్తిడి కారణంగా మగవారు, ఆడవారు కూడా ఒత్తిడిని లోనవుతూ ఉంటారు. ఈ ఒత్తిడిని కొన్ని ఈజీ చిట్కాలతోనే సులభంగా తగ్గించుకోవచ్చు. ఒత్తిడి వల్ల చాలా వరకు ఇతర అనారోగ్య సమస్యలు కూడా వస్తూ ఉంటాయి. ఈ మధ్య కాలంలో ఒత్తిడి అనేది సర్వ సాధారణమయ్యింది. ఎంతో మంది ఆందోళన, ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నారు. ఒత్తిడిని ఎక్కువగా తీసుకోవడం వల్ల అనేక ఇతర సమస్యలు కూడా ఎదుర్కొనాల్సి వస్తుంది. ఇంట్లోని, ఆఫీసులోని సమస్యల కారణంగా మనిషి ఉక్కిరి బిక్కిరి అవుతాడు. ఈ క్రమంలో ఒత్తిడిని ఎదుర్కొనాల్సి వస్తుంది. కానీ ఈ చిన్న చిట్కాలతో ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. ఎక్కువగా ఉద్యోగం చేసే మహిళలు ఒత్తిడికి గురవుతున్నారు. మహిళలకు అయితే ఇంట్లో పని, ఆఫీసులో పని కారణంగా చాలా ఒత్తిడిగా ఉంటుంది. పెళ్లైన మహిళలు మీ దేని ముందుగానే మీరు ప్లాన్ చేసుకోవాలి. కుదరని సమయంలో ఇతర ఆప్షన్స్ ఎంచుకోవాలి. ఇలా చేయడం వల్ల మహిళల్లో ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. ఇంట్లోని వాళ్లకు మీ ఇబ్బందిని చెప్పడం వల్ల కాస్త రిలాక్స్ అవుతారు. మగ వారు కూడా ఎక్కువగా ఒత్తిడిని ఎదుర్కొనాల్సి వస్తుంది. ఈ ఒత్తిడిని తట్టుకోలేక మద్యపానం, ధూమపానానికి అలవాటు అవుతారు. అలా కాకుండా మగవారు కూడా తమ సమస్యలను ఆఫీసులో, ఇంట్లో చెప్పడం వల్ల కాస్త రిలాక్స్ పొందవచ్చు. ఒత్తిడి ఎక్కువగా ఉంటే మాత్రం వైద్యుల్ని సంప్రదించాలి. అలాగే మిమ్మల్ని రిలాక్స్ చేసే ఫుడ్స్ తీసుకోవాలి. ఉదయాన్నే యోగా, ధ్యానం, వాకింగ్ వంటివి చేయడం వల్ల కూడా ఒత్తిడి అనేది తగ్గుతుంది.



## వంట పాత్రల జిడ్డు వదిలించడానికి వేడి నీటిని ఉపయోగిస్తున్నారా?

తొలిఅడుగు, ఆరోగ్యం : : వంటకు పాత్రలను శుభ్రం చేసేటప్పుడు చాలా మంది వేడి నీటిని ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా నూనెతో కూడిన జిడ్డు పాత్రలను శుభ్రం చేయడం, వంట పాత్రలపై అంటుకున్న నూనెను వదిలించడానికి చాలామంది వేడి నీటిని ఉపయోగిస్తారు. కానీ ఈ పద్ధతి అంత మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. వంటకు వినియోగించే పాత్రలను శుభ్రం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే లేనిపోని చిక్కులకు ఇవే కారణం అవుతాయి. ముఖ్యంగా నూనెతో కూడిన జిడ్డు పాత్రలను శుభ్రం చేయడం గృహిణులకు అతిపెద్ద సవాల్. ఇవి ఓ పట్టాన శుభ్రం కావు. దీంతో వంట పాత్రలపై అంటుకున్న నూనెను వదిలించడానికి చాలామంది వేడి నీటిని ఉపయోగిస్తారు. కానీ ఈ పద్ధతి అంత మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. పాత్రలపై జిడ్డును వేడి నీటితో తేలికగా శుభ్రం చేయవచ్చు. కానీ ఆ తర్వాత సంభవించే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అసలెందుకు వేడి నీటితో పాత్రలను శుభ్రం చేయకూడదో ఇక్కడ తెలుసుకుందాం. జిడ్డైన పాత్రలను శుభ్రం చేయడానికి వేడి నీటిని ఉపయోగించడం వల్ల.. అందులో ఉపయోగించే ఆహారంపై భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే వేడి నీటితో జిడ్డు పాత్రలను కడిగినప్పుడు.. వాటిపై మురికి నీరు బలంగా అంటుకుపోతుంది. పాత్రలపై వేడి నీరు చల్లారిన తర్వాత, ఈ విధమైన మరకలు పాత్రలపై కనిపిస్తాయి.మీరు వేడి నీటిలో నాన్ స్టిక్ లేదా ఐరన్ పాత్రలను శుభ్రం చేస్తే.. దానిలోని ఉపరితల పూత మరింత ప్రభావితం అవుతుంది. వేడి నీరు పాత్రల్లో పగుళ్లకు కారణమవుతుంది. ముఖ్యంగా నాన్-స్టిక్ ప్యాన్‌లను వేడి నీటితో కడిగితే అవి త్వరగా పాడైపోతాయి.బదులుగా సబ్బుతో సున్నితంగా వీటిని శుభ్రం చేయాలి. ప్యాన్‌లను శుభ్రం చేసేటప్పుడు, తేలికపాటి డిష్‌వాషింగ్ సబ్బు లేదా ద్రవాన్ని ఉపయోగించాలి. ఇది పాత్రలకు హాని కలిగించకుండా మొండి మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. స్టీల్, ఉన్ని వంటివి కాకుండా మృదువైన సిలికాన్ స్క్రబ్బర్‌లను పాత్రలను శుభ్రం చేయడానికి ఎంచుకోవాలి. కఠినమైన స్క్రబ్బర్‌లు పాత్రలఉపరితలంపై గీతలు పడేలా చేస్తాయి. కంటైనర్ పైన ఉన్న రక్షిత పొరలను దెబ్బతీస్తాయి.



## శాకాహారం తినడమే ఆరోగ్యానికి మేలు..

తొలిఅడుగు, ఆరోగ్యం : నాన్ వెజ్ అంటే చాలా మందికి ప్రాణం. నాన్ వెజ్ తినడం బలం అనుకుంటారు. కానీ అది తినడం వల్ల వచ్చే ప్రాబ్లమ్స్ అన్నీ ఇన్నీ కావు. నాన్ వెజ్ ఎక్కువగా తింటే గుండెపై ఎఫెక్ట్ పడుతుంది. కాబట్టి నాన్ వెజ్ కంటే శాకాహారం తినడమే ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాన్ వెజ్ అంటే చాలా మంది ఇష్ట పడి మరీ తింటారు. ముక్క లేనిదే ముద్ద దిగదు. ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో మాంసాహారంతో చేసిన ఫుడ్స్ తీసుకుంటారు. నాన్ వెజ్ వల్ల కూడా శరీరానికి కొన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయినా మాంసాహారం కంటే శాకాహారం తినడమే ఆరోగ్యానికి మేలని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది గుండె పోటుతో ఎక్కువగా మరణిస్తున్నారు. గుండె ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండి పని చేయాలంటే శాకాహారమే తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. శాకాహారం తీసుకోడం వల్ల గుండెకు ఏంతో మేలు జరుగుతుందని అంటున్నారు.శాకాహారంలో ఎక్కువగా కొవ్వు పదార్థాలు అనేవి ఉండవు. వీటి వల్ల రక్త ప్రసరణ అనేది సజావుగా సాగుతుంది. కొవ్వు ఉన్న ఆహారాలు తింటే బ్యాడ్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది రక్త ప్రసరణకు అడ్డంకిగా మారుతుంది. దీంతో గుండె పని తీరు అనేది తగ్గుతుంది. శాకాహారం తీసుకోవడం వల్ల బీఎంఐ రేటు కూడా పెరుగుతుంది. వెజిటేరియన్ ఫుడ్ ఎక్కువగా తినేవారు ఎక్కువ రోజులు బతుకుతారు. ఓబెసిటీ, అధిక బరువు, బ్యాడ్ కొలెస్ట్రాల్, రక్త పోటు, డయాబెటీస్ అనేవి వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. శాకాహారం ద్వారా ఫైబర్, ప్రోటీన్ కూడా ఎక్కువగా లభిస్తాయి. కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. దీని వల్ల ఎలాంటి జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తవు. శాకాహారులు జంక్ ఫుడ్‌కి కూడా దూరంగా ఉంటే మరింత మంచిది.



## కోడిగుడ్డుతో పచ్చి కారం చేయండి..

తొలిఅడుగు, ఆరోగ్యం : కోడిగుడ్డుతో చాలా రుచి కరమైన రెసిపీలు తిని ఉంటారు. ఈ సారి ఈ వంటకం కూడా తయారు చేయండి. అదే కోడి గుడ్డు పచ్చికారం. నోరు చప్పగా ఉన్నప్పుడు, ఏదన్నా వెరైటీగా తినాలి అనిపించినప్పుడు, జ్వరంలో ఉన్నప్పుడు కూడా ఈ కర్రీ చేసుకుని వేడి వేడిగా తినవచ్చు. కోడిగుడ్డు అంటే చాలా మందికి ఇష్టం. కోడి గుడ్డుతో ఎన్నో రకాల వంటలు తయారు చేస్తూ ఉంటారు. కోడి గుడ్డుతో ఏం చేసినా చాలా రుచిగా ఉంటాయి. ఈజీగా అయిపోయే కర్రీస్‌లో గుడ్లు కూడా ఒకటి. కోడిగుడ్డుతో చాలా రుచి కరమైన రెసిపీలు తిని ఉంటారు. ఈ సారి ఈ వంటకం కూడా తయారు చేయండి. అదే కోడి గుడ్డు పచ్చికారం. నోరు చప్పగా ఉన్నప్పుడు, ఏదన్నా వెరైటీగా తినాలి అనిపించినప్పుడు, జ్వరంలో ఉన్నప్పుడు కూడా ఈ కర్రీ చేసుకుని వేడి వేడిగా తినవచ్చు. ఒక్కసారి కోడి గుడ్డు పచ్చికారం చేశారంటే ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది. మరి కోడి గుడ్డు పచ్చికారం కర్రీ ఎలా తయారు చేస్తారు? ఈ రెసిపీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.



కోడి గుడ్డు పచ్చి కారానికి కావాల్సిన పదార్థాలు:
కోడి గుడ్డు, ఉల్లిపాయలు, పచ్చి మిర్చి, కొత్తిమీర తరుగు, కారం, ఉప్పు, పసుపు, అల్లం, వెల్లుల్లి, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, యాలకులు, జీలకర్ర, ధనియాలు, పెరుగు, కసూరి మేతి, గరం మసాలా, ఆయిల్.

కోడి గుడ్డు పచ్చి కారం తయారీ విధానం:
ముందుగా కోడిగుడ్లను ఉడికించి పొట్టు తీసి పక్కన పెట్టాలి. మిక్సీ తీసుకుని అందులో అల్లం, వెల్లుల్లి, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, యాలకులు, జీలకర్ర, ధనియాలు, పెరుగు, కొత్తిమీర వేసి మిక్సీ పట్టాలి. ఆ తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో ఆయిల్ వేసి వేడి చేయాలి. బిర్యానీ ఆకులు వేసి వేగాక.. ఉల్లిపాయలు, పచ్చి మిర్చి వేసి కలర్ మారేంత వరకు వేయించాలి. ఆ తర్వాత మిక్సీ పట్టిన పేస్ట్ వేసి ఆయిల్ పైకి తేలేంత వరకు ఫ్రై చేయాలి. ఈ పేస్ట్ బాగా వేగాక.. కారం, పసుపు, ఉప్పు, గరం మసాలా వేసి ఓ నిమిషం వేయించి నీళ్లు వేసి బాగా ఉడికించాలి. నీళ్లు వేశాక కోడి గుడ్లను కూడా వేసి ఉడికించాలి. కోడి గుడ్లను కట్ చేసి కూడా వేసుకోవచ్చు. కర్రీ దగ్గర పడుతున్నప్పుడు కొద్దిగా కొత్తిమీర, కసూరి మేతి చల్లి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. అంతే ఎంతో రుచిగా ఉండే కోడి గుడ్డు పచ్చికారం సిద్ధం.

# తండేల్ పెద్ద విజయం సాధించాలి



తొలిఅడుగు, సినిమా : యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్ బ్యానర్‌పై బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. శుక్రవారం బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ ఈ మూవీ హిందీ ట్రైలర్‌ను ముంబైలో లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ మాట్లాడుతూ "తండేల్ ఫిబ్రవరి 7న వస్తుంది. అలాగే మా అబ్బాయి నటించిన సినిమా కూడా అదే రోజు వస్తుంది.అయినా పర్లేదు ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కి వస్తానని చెప్పాను. కథ బావుంటే ఎన్ని సినిమాలు అయినా ఆడియన్స్ చూస్తారు. తండేల్ ట్రైలర్ నాకు చాలా నచ్చింది. డైరెక్టర్ చాలా అద్భుతంగా తీశారు. ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించాలి"అని అన్నారు. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ "ఇది ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. శ్రీకాకుళం వెళ్లి అక్కడ మత్స్యకారుల్ని కలుసుకోవడం జరిగింది. వాళ్ళు చెప్పిన సంఘటనలు విన్నప్పుడు ఈ సినిమా నాకు ఎంత ఛాలెంజింగ్‌గా ఉంటుందో అర్థమైంది. ఇలాంటి కథలు యాక్టర్స్‌కి చాలా అరుదుగా వస్తాయి. ఇలాంటి సినిమాలో పార్ట్ కావడం అదృష్టంగా భావిస్తున్నాను. చందు చాలా అద్భుతంగా సినిమాని తీశాడు"అని తెలిపారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ "తండేల్ నిజంగా జరిగిన కథ. వైజాగ్ తీర ప్రాంతంలోని కొందరు వ్యక్తులు చేపల వేటకు గుజరాత్ వెళ్లి పొరపాటున బోర్డర్ క్రాస్ చేసి పాక్ సైన్యం చేతిలో చిక్కుకొని జైలు పాలైనవారి కథ ఇది. దర్శకుడు చందు ఈ కథని అద్భుతంగా తీర్చిదిద్దాడు. జైలు సీన్స్, విలేజ్ సీన్స్, లవ్ స్టోరీ ఆడియన్స్ ని విశేషంగా ఆకట్టుకుంటాయి"అని తెలియజేశారు. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ "ఇది బ్యూటీఫుల్ లవ్ స్టోరీ. రాజు అనే క్యారెక్టర్ కరాచీలో తన మనుషుల కోసం ఏం చేశాడనేది కూడా చాలా ఆసక్తికరంగా వుంటుంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ పాల్గొన్నారు.

# మోనాలిసాకు లక్కీ ఆఫర్



తొలిఅడుగు, సినిమా మహా కుంభమేళాలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ అమ్మాయి సోషల్ మీడియాలో జోరుగా వైరలైన సంగతి తెలిసిందే. పూసలమ్ముకునే ఆ అమ్మాయి ఫొటో ని కొంతమంది తీయగా ఆమె ఓవర్ నైట్‌లో పాపులర్‌రైం ది. ఆ అమ్మాయికి 'కుంభమేళా మోనాలిసా' అనే ట్యాగ్ లైన్ కూడా వచ్చేసింది. అంతేకాదు ఆ అమ్మాయి అందానికి ముగ్ధుడైన బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా, ఆమె కు తన సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఆఫర్ చేశాడు. ఇలాంటివన్నీ సాధారణంగా ప్రకటనలకే పరిమితం అవుతాయని, కార్యరూపం దాల్చవని అంతా అనుకుంటారు. కానీ మిశ్రా మాత్రం ఆ అమ్మాయిని వెతికి పట్టుకున్నాడు. మధ్యప్రదేశ్ ఖర్గోన్ జిల్లాలో ఉన్న మహేశ్వర్ అనే ఊరిలో ఉన్న మోనాలిసా ఇంటికెళ్లాడు. ఆమెను తన సినిమాలోకి తీసుకుంటున్నట్టు చెప్పాడు. అక్కడికక్కడే అగ్రిమెంట్ కూడా రాయించుకున్నాడు. అలా తొలి సినిమాకు సంతకం చేసిన మోనాలిసా.. మిశ్రా తీయబోయే 'ది డైరీ ఆఫ్ మణిపూర్' చిత్రంలో శక్తివంచన లేకుండా పనిచేస్తానని చెప్పుకొచ్చింది. మోనాలిసా చాలా అమాయకంగా ఉందని, ఆమెకు పూర్తిస్థాయిలో నటనలో శిక్షణనిచ్చే బాధ్యత తీసుకుంటానని తెలిపాడు మిశ్రా.

# హీరో, హీరోయిన్ లేకుండా సినిమా తీశాం

తొలిఅడుగు, సినిమా : 'హీరో హీరోయిన్ లేకుండా ఒక సినిమా తీయాలి అంటే ఎలా అని ఆలోచనతో ఈ కథ మొదలైంది. కథ హీరో అయితే ఎలా ఉండబోతుంది అని ఈ కథ రాశాం. ఈ చిత్రానికి పనిచేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా. ఈ సినిమాను మొత్తం దగ్గరుండి చూసుకున్నది మా అన్నయ్య గౌతమ్ పట్నాయక్. ఈ చిత్రంలోని కీలక పాత్ర విషయానికి వస్తే నాకు వంశీ మాత్రమే ఖచ్చితంగా ఈ కథకు, పాత్రకు ఫర్ఫెక్ట్ అని అనిపించింది. వేరే ఎవరిని నేను ఆ పాత్రకు ఊహించుకోలేక పోయాను. జెమిని సురేష్ క్యారెక్టర్ ప్రత్యేకమైంది' అని దర్శకుడు ఆర్‌పి పట్నాయక్ అన్నారు. ఆయన దర్శకత్వం వహించిన కొత్త సినిమా 'కాఫీ విత్ ఏ కిల్లర్'. సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సతీష్ నిర్మించిన ఈ చిత్రంలో టెంపర్ వంశీ, శ్రీనివాసరెడ్డి, సత్యం రాజేష్, రవిబాబు, అంబటి శ్రీను, శ్రీరాప, జెమిని సురేష్ తదితరులు కీలక పాత్ర పోషిస్తున్నారు. నేరుగా ఈ సినిమా ఓటీటీ లోనే విడుదలయ్యింది.



# శంభాజీ మహారాజ్ జీవితం అధారంగా 'ఛావా'

తొలిఅడుగు, సినిమా విక్కీ కౌశల్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఛావా'. దినేష్ విజన్ నిర్మాతగా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఈనెల 14న రిలీజ్ కాబోతోంది.ఛత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా ఈ సినిమా రూపొందింది. ఈ చిత్రంలోని 'జానూ తూ..' అంటూ సాగే సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను చిత్ర బృందం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించింది. అయితే కాలికి గాయమై నొప్పితో ఉన్నప్పటికీ కథానాయిక రష్మిక మందన్న వీల్‌చైర్‌లో ఈ ఈవెంట్‌కి రావడం అందర్నీ సర్‌ప్రైజ్ చేసింది. ఈ సందర్భంగా హీరో విక్కీ కౌశల్ మాట్లాడుతూ, 'ఈ సినిమా కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో ప్రిపేర్ అయ్యాను. యుద్ధాలు, గుర్రపు స్వారీల్లో శిక్షణ తీసుకున్నాను. అన్నింటికిమించి ఛత్రపతి శంభాజీ మహారాజ్ అనే పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం, నా మనసుని ఆ పాత్ర కోసం సన్నద్ధం చేసుకోవడం సవాలుగా అనిపించింది. దర్శకుడు లక్ష్మణ్ మొదటి నుంచి కూడా నన్ను పాత్ర పేరుతోనే పిలుస్తుంటారు. నేను ఈ పాత్రను పోషించగలను అనే నమ్మకాన్ని అలా ఆయన నాలో ముందు నుంచీ కలిగిస్తూనే వచ్చారు. నిజమైన



యోధుల కథను చెబుతున్నందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఇంత గొప్ప చిత్రాన్ని నిర్మించిన దినేష్ విజన్‌కి, తెరకెక్కించిన లక్ష్మణ్‌కి ధన్యవాదాలు. రెహమాన్ సంగీతం సినిమా స్థాయిని పెంచేసింది. ఇలాంటి పాత్ర నాకు దొరకడం నా అదృష్టం. జీవితంలో ఒక్కసారే ఇలాంటి అవకాశం వస్తుంది. ఈ మూవీ చాలా గొప్పగా వచ్చింది. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు. 'ఈ చిత్రంలో మాటలకు అందని భావం ఉంటుంది. అలాగే ఓ దైవత్వం ఉంటుంది, అంతులేని ప్రేమా ఉంటుంది. అందుకే ఈ చిత్రాన్ని చేయాలని ఫిక్స్ అయ్యా. ఫిక్షనల్ క్యారెక్టర్ల విషయంలో కొన్నింటిని మేనేజ్ చేయొచ్చు.

# ఎగిరే గువ్వలాగా..



తొలిఅడుగు, సినిమా ఎగిరే గువ్వలాగా..దర్శకుడు రామ్ గోపాల్ వర్మ నిర్మించిన నయా సినిమా 'శారీ' (టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ అనేది ట్యాగ్‌లైన్'.గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో ఆర్జీవి-ఆర్వి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మళయాళ భాషల్లోఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సత్య దు, ఆరాధ్య దేవి హీరో, హీరోయిన్లుగా పలు నిజ జీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా దీన్ని రూపొందించారు.తాజాగా శుక్రవారం ఆర్‌జీవీ మ్యూజిక్ డెన్ ద్వారా ఈ చిత్రంలోని సెకండ్ లిరికల్ వీడియో సాంగ్ 'ఎగిరే గువ్వలాగా..'ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్‌జీవీ మాట్లాడుతూ,'ఈ పాట రాకేష్ పనికెళ్ళ ట్యూన్ చేసి లిరిక్ కూడా తనే ఇచ్చాడు. పాటలో సాహిత్యం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. సింగర్ సాయి చరణ్ ఈ పాటను అద్భుతంగా పాడారు' అని తెలిపారు. "మా చిత్రంలోని తొలి లిరికల్ సాంగ్ 'ఐ వాంట్ లవ్'కి విశేష స్పందన లభించింది. 'ఎగిరే గువ్వలాగా..' పాటను హిందీ, తమిళ, మళయాళ భాషల్లో కూడా రిలీజ్ చేశాం. ప్రస్తుతం సెన్సార్ జరుగుతోంది. త్వరలోనే విడుదల తేదీ ప్రకటిస్తాం' అని నిర్మాత రవి శంకర్ వర్మ చెప్పారు.

# హర్షిత్, బిష్ణోయ్ దెబ్బకు ఇంగ్లండ్ ధమాల్



**తొలిఅడుగు, ఇంగ్లండ్** : ఇంగ్లండ్‌తో జరిగిన నిర్ణయాత్మక నాల్గో టి20లో టీమిండియా 15 పరుగుల తేడాతో గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను చేజిక్కించుకుంది. తొలుత టీమిండియా బ్యాటర్లు నిరాశపరిచినా.. దూబే, పాండ్యా అర్ధసెంచరీలతో రాణించడంతో భారతజట్టు 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 181పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో ఇంగ్లండ్ ఓపెనర్లు ధాటిగా ఇన్నింగ్స్‌ను ఆరంభించినా.. ఆ తర్వాత హర్షిత్ రాణా, బిష్ణోయ్ ల దెబ్బకు 166పరుగులకే కుప్పకూలింది. దీంతో ఐదు టి20ల సిరీస్‌ను భారత్ 3-1తో చేజిక్కించుకొంది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. 12 పరుగుల వద్ద వరుసగా మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. సంజూ శాంసన్(1), తిలక్ వర్మ(0), సూర్యకుమార్(0) దారుణంగా విఫలమయ్యారు. ఆ దశలో అభిషేక్ శర్మ(29), రింకు సింగ్(30) కలిసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ 4వ వికెట్‌కు 45పరుగులు జోడించారు. ఆ తర్వాత వీరిద్దరూ ఔటైనా.. హార్దిక్ పాండ్యా (53బీ 30బంతుల్లో, 4ఫోర్లు, 4సిక్సర్లు), శివమ్ దూబే (53బీ 34 బంతుల్లో 7ఫోర్లు, 2సిక్సర్లు) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. దీంతో టీమిండియా 19 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. చివరి ఓవర్‌లో టీమిండియా కేవలం 3 పరుగులు మాత్రమే చేసి మూడు వికెట్లు కోల్పోయింది. చివరి ఓవర్‌ను జేమీ ఓవర్టన్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో సాకిబ్ మహమూద్‌కు మూడు, జేమీ ఓవర్టన్‌కు రెండు, బ్రైడన్ కార్స్, ఆదిల్ రషీద్‌కు తలో వికెట్ పడగొట్టారు. ఛేదనలో భాగంగా ఇంగ్లండ్ ఓపెనర్లు సాల్ట్(23), డకెట్(39) ధాటిగా ఇన్నింగ్స్‌ను ఆరంభించారు. ఈ జోడీని బిష్ణోయ్ విడదీశాడు. ఆ తర్వాత బ్రూక్(51బీ 26బంతుల్లో 5ఫోర్లు, 2 సిక్సర్లు) ధనా ధన్ అర్ధసెంచరీతో మెరిసినా.. లోయర్ ఆర్డర్ బ్యాటర్ల పని హర్షిత్(3/33), వరుణ్ చక్రవర్తి(2/28) పని పట్టారు. దీంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 19.4ఓవర్లలో 166పరుగుల వద్ద ముగిసింది. ఈ సిరీస్ గెలుపుతో ఇంగ్లండ్‌పై భారత్ వరుసగా ఐదో టి20 సిరీస్‌ను చేజిక్కించుకొని రికార్డు నెలకొల్పింది.

# సెంచరీ హీరో తన్మయ్‌కు జగన్మోహన్ రావు అభినందనలు

**తొలిఅడుగు, :** ప్రస్తుతం జరుగుతున్న రంజీ సీజన్‌లో నాలుగు శతకాలు, రెండు హాఫ్ సెంచరీలతో సాధించిన హైదరాబాద్ ఓపెనర్ తన్మయ్ అగర్వాల్‌ను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్మోహన్ రావు అభినందించారు. నాగపూర్‌లో విదర్భతో జరుగుతున్న ఈ సీజన్ ఆఖరి రంజీ మ్యాచ్‌ను జగన్మోహన్ రావు ప్రత్యక్షంగా వీక్షించారు. హైదరాబాద్ ఆటగాళ్ల ప్రదర్శనను తిలకించి మ్యాచ్ అనంతరం జట్టుతో సమావేశమై వారి ఆటతీరుపై విశ్లేషించారు. గ్రూప్-బిలో టాపర్‌గా ఉన్న విదర్భపై ఎలాగైనా గెలవాలని సూచించారు. ఈ సీజన్‌లో ఆడిన ఏడు మ్యాచ్లో 84.36 సగటుతో 928 పరుగులు చేసిన తన్మయ్ ను ప్రశంసించారు. తన్మయ్ త్వరలో టీమిండియాలోకి రావాల ని ఆకాంక్షించారు. తన సొంత నిధులు నుంచి రూ.లక్ష నగదు బహుమతిని జగన్మోహన్ రావు ప్రకటించారు. ఇక, ఏడు మ్యా చ్లో 33 వికెట్లు పడగొట్టిన స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ ప్రదర్శననూ కొనియాడారు. ఈ సీజన్ హైదరాబాద్ విజయంతో ముగించాలని, ఆ బాధ్యతను కెప్టెన్ సివి మిలింద్, అంతర్జాతీయ పేసర్ మహ్మద్ సిరాజ్ తీసుకోవాలని సూచించారు.



## సచిన్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

**తొలిఅడుగు, :** టీమిండియా దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌కు బిసిసిఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. ముంబయిలో శనివారం జరిగే బిసిసిఐ వార్షిక సమావేశంలో సచిన్‌ను ఈ అవార్డుతో ఘనంగా సత్కరించనున్నట్లు వెల్లడించింది. 51ఏళ్ల సచిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా ఇప్పటికీ కొనసాగుతున్నాడు. అలాగే సెంచరీల్లోనూ వంద సెంచరీలు కొట్టిన ఏకైక ఆటగాడు కూడా టెండూల్కర్ మాత్రమే. వన్డేల్లో 44.83 సగటుతో 18,426 పరుగులు చేయగా.. ఇందులో 49 సెంచరీలు, 96 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇక టెస్ట్‌ల్లో 53.78 సగటుతో 15,921 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 68 అర్ధ సెంచరీలు ఉన్నాయి. భారత్ తరఫున మొత్తం 664 మ్యాచ్‌లు ఆడాడు. 48.52 సగటుతో 34,357 పరుగులు చేశాడు. వీటిలో 100 సెంచరీలు, 164 అర్ధ సెంచరీలు ఉన్నాయి. క్రికెట్ జగత్తులో 200 టెస్టులు, 463 వన్డేలు ఆడిన ఏకైక ప్లేయర్ సచిన్ మాత్రమే. కెరీర్‌లో ఒకే ఒక్క టి20 మ్యాచ్ మాత్రమే ఆడి ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. 2023లో ప్రతిష్టాత్మక సికె నాయుడు అవార్డు దిగ్గజ వికెట్ కీపర్ ఫరోక్ ఇంజనీర్, మాజీ కోచ్ రవిశాస్త్రికి లభించాయి. 1994లో భారత జట్టు తొలి కెప్టెన్ కర్నల్ సికె నాయుడు గౌరవార్థం ఈ అవార్డును బిసిసిఐ క్రికెటర్లకు అందజేస్తూ వస్తోంది. సికె నాయుడు 1916 నుంచి 1963 వరకు సుదీర్ఘంగా 47ఏళ్ల పాటు ఫస్ట్‌క్లాస్‌లో కొనసాగారు. ఇది ఒక ప్రపంచ రికార్డు.

## ఫైనల్లో యువ భారత్
## సెమీస్‌లో ఇంగ్లండ్‌పై ఘన విజయం




**తొలిఅడుగు,** ఐసిసి అండర్-19 మహిళల టి20 ప్రపంచకప్ ఫైనల్లో భారత జట్టు ప్రవేశించింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో ఇంగ్లండ్ మహిళలపై తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 114 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా.. మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే ఛేదించింది. ఓపెనర్లు కమలిని-త్రిష జోడి తొలి వికెట్‌కు శుభారంభం అందించారు. వీరిద్దరూ 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఫోబ్ బ్రెట్ బౌలింగ్ త్రిష అవుట్ అయ్యింది. 29 బంతుల్లో 35 పరుగులు చేసింది. ఆ తర్వాత కమలిని-సానిక చల్కే జోడీ టీమిండియా విజయాన్ని ఖరారు చేశారు. దీంతో భారత్ ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. కమలిని 50 బంతుల్లో 56 పరుగులతో రాణించింది. సానికా 12 బంతుల్లో ఒక ఫోర్ సహాయంతో 11 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. అంతకుముందు ఇంగ్లండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. డేవినా పెర్రిన్, కెప్టెన్ అబి నార్గ్రోవ్ తప్ప ఇతర బ్యాటర్స్ రాణించలేకపోయారు. పెర్రిన్ 40 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 45 పరుగులు చేయగా, నార్గ్రోవ్ 25 బంతుల్లో మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 పరుగులు చేసింది. పారుణిక సిసోడియా, వైష్ణవి శర్మ బంతితో ఆకట్టుకున్నారు. ఇద్దరు చెరో మూడు వికెట్ల పడగొట్టారు. ఆయుషి శుక్లాకు రెండు వికెట్లు దక్కాయి. దీంతో ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సిసోడియా(3/21)కు దక్కింది.

# కోహ్లి క్లీన్ బౌల్డ్



**తొలిఅడుగు, :** ఇటీవల న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్టు సిరీస్‌లలో ఘోరంగా విఫలమైన టీమిండియా సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లి రంజీ ట్రోఫీలో ఆడడం ద్వారా మళ్లీ గాడిలో పడాలని తహతహలాడుతున్నాడు. ఈ క్రమంలో ఢిల్లీ తరఫున రంజీ మ్యాచ్ ఆడాడు. రైల్వేస్‌తో జరుగుతున్న ఎలైట్ గ్రూప్ డి మ్యాచ్‌లో కోహ్లి బరిలోకి దిగాడు. అయితే ఈ మ్యాచ్‌లో కోహ్లి పూర్తిగా నిరాశ పరిచాడు. 15 బంతులు ఎదుర్కొన్న కోహ్లి ఒక ఫోర్‌తో 6 పరుగులు చేసి రైల్వే బౌలర్ హిమాన్షు సంగ్వాన్ వేసిన అద్భుత బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కోహ్లి బ్యాటింగ్ విన్యాసాలను చూడాలని భారీ సంఖ్యలో స్టేడియానికి తరలివచ్చిన అభిమానులకు నిరాశే మిగిలింది. కోహ్లి తన పేలవమైన ఫామ్‌ను ఈసారి కూడా కొనసాగిస్తూ సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు. కొంత కాలంగా కోహ్లి వరుస వైఫల్యాలు చవిచూస్తున్న సంగతి తెలిసిందే. మళ్లీ ఫామ్‌ను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో రంజీ బరిలోకి దిగాడు. కానీ రంజీలోనూ అతని బ్యాటింగ్ తీరు ఏమాత్రం మారలేదు. బంతిని అంచన వేయడంలో విఫలమై క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఇక ఈమ్యాచ్‌లో ఢిల్లీ తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట నష్టానికి 334 పరుగులు చేసింది. కెప్టెన్ ఆయూష్ బడోని 77 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 99 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ క్రమంలో ఒక్క పరుగు తేడాతో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. శుక్రవారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి సుమిత్ మాథూర్ 78 (బ్యాటింగ్), సిద్ధాంత్ శర్మ 15 (బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. కాగా, ఢిల్లీ ఇప్పటి వరకు 93 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధిం చింది. కాగా, రైల్వేస్‌మొదటి ఇన్నింగ్స్‌లో 241 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.